PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక
ఆదివారం 15-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 193 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ. 10 లక్షల కోట్లు ఆవిరి!
- 1470 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 488 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి, మెటల్ షేర్లు భారీగా పతనం

## పానిక్ బుకింగ్స్ వద్దు

- దేశంలో వంటగ్యాస్ కొరత లేదు
- ప్రజలు ఆందోళన చెందొద్దని కేంద్ర





## కాంగ్రెస్ అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోదీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోదీ

ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్గా ప్రసంగించారు. కోక్రఝర్లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు.

## గందరగోళం వద్దు, కావలసినంత ఉంది
## గ్యాస్ సరఫరాపై అపోహలు పడకండి



- ఎలాంటి భయాందోళనకు గురి కావొద్దు బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు - అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు చర్యలు కఠినంగా ఉంటాయి
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చేయండి - గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి - కలెక్టర్లు,ఎస్.పిలు, పోలీస్ కమిషనర్ల వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

## మాజీ డీజీపీ హెచ్ దొర కన్నుమూత



- అనారోగ్యంతో చికిత్స పొందుతూ నిమ్స్ తుదిశ్వాస
- నక్సలిజంపై కఠిన చర్యల్లో కీలక పాత్ర
- గ్రేహౌండ్స్ దళాన్ని బలోపేతం చేసిన అధికారిగా గుర్తింపు



## మూసీకి 20 టీఎంసీల గోదావరి జలాలు

మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు."నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం.మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టాం. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం.

## గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బందులు వద్దు



రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, వంట గ్యాస్ వినియోగదారులకు పంపిణీలో ప్రస్తుత పరిస్థితులపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సీఎస్ కే. రామకృష్ణారావు సమీక్ష చేశారు.

## హైదరాబాద్కు మరో 3 కొత్త రెగ్యులర్ రైలు సర్వీసులు

- హర్షం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి
- ప్రధాని, రైల్వేశాఖ మంత్రికి ధన్యవాదములు తెలిపిన కేంద్ర మంత్రి



పెరుగుతున్న జనాభా, ఆయా మార్గాలలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా భారతీయ రైల్వే నూతన రైలు సర్వీసులను ప్రారంభిస్తూ ఉంటుంది. అందులో భాగంగా 2014 నుంచి ఇప్పటివరకు గత 12 సంవత్సరాల కాలంలో హైదరాబాద్ కేంద్రంగా భారతీయ రైల్వే 91 కొత్త రైలు సర్వీసులను ప్రారంభించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. ఈ రైళ్లన్నీ కూడా జంటనగరాల పరిధిలోని రైల్వేస్టేషన్ల నుంచే (హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి టర్మినల్) ప్రారంభమవుతున్నాయని, కొత్త సర్వీసుల ప్రారంభంతో పాటుగా.. ఇప్పటికే నడుస్తున్న రైలు సర్వీసుల్లో.. పాత కోచ్ లను ఆధునీకరించి ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి కూడా భారతీయ రైల్వే నిరంతరం కృషి చేస్తోందన్నారు.

# కవయిత్రి మొల్ల మాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

దమ్మపేట మార్చి 13 (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గ్రామంలో కుమ్మర శాలివాహన కులస్తుల ఆహ్వానం మేరకు కవయిత్రి మొల్లమాంబ,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన బూర్గం పహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రం మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.ఈ సందర్భంగా కుమ్మర శాలవాహన సంఘం నాయకులు తాటి ని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16వ



శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాసినది. ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించింది. మొల్ల శ్రీ కృష్ణదేవరాయలు సమయం (16వ శతాబ్దం) లోనిదని ప్రశస్తి మొల్ల శైలి చాలా సరళమైంది, రమణీయమైంది అన్నారు మొల్ల రామాయణం ఆరు కాండాలలో 871 పద్యాలతోళి1రి కూడుకుంది. ఈ కావ్యాన్ని మొల్ల కేవలం ఐదు రోజులలో రాసిందని ప్రతీతి. మొల్ల రచన ఆనాటి పద్ధతికి విరుద్ధంగా వాడుక భాషకు దగ్గరగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో అంకత ఉమా మహేశ్వరరావు, రాచురిపల్లి సర్పంచ్ చిట్టి బాబు మల్కారం మాజీ సర్పంచ్ రూప్ సింగ్, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, రావూరి వీరయ్య,తిరువీధుల ధన్ రాజ్,నల్లపు నాగేంద్ర, బాలాజీ, ఈశ్వర్,యేసు బాబు,శ్రీను,వార్డ్ మెంబర్ సవలం నరసింహ రావు,గోవింద రావు కుమ్మర శాలవాహన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, మార్చి 13 : (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాల చెరువు రోడ్ లో నూతన లైఫ్ కేర్ హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాజమాన్యం ఆహ్వానం మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెచ్చా ,ని డా. వీర్ల శ్రీనాథ్, శాలువాతో సత్కరించారు అనంతరం మెచ్చా నాగేశ్వరరావు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీతారామస్వామి, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,14 వ వార్డు కౌన్సిలర్ డా.భుక్య ఉదయ జ్యోతి(ప్రసాద్), సంక ప్రసాద్,మోహన్ రెడ్డి,టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ,గోవింద్, వేదాంతపురం మాజీ సర్పంచ్ ప్రసాద్,గూడవర్తి వెంకటేశ్వరరావు,నవీన్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన.ఎంపీడీవో రవీందర్ రెడ్డి



దమ్మపేట, మార్చి 13 (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం దాదాపు 28 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.వెంటనే పాఠశాల సిబ్బంది విద్యార్థులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని సమాచారం..ఈ ఘటనపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో బి రవీంద్ర రెడ్డి, పాఠశాలను సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అలాగే పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించడం,వాటర్ పైపులు మరియు తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచడం పై సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

దమ్మపేట, మార్చి 13 (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో అల్లాడి అప్పారావు- రమాదేవి దంపతుల కుమారుడు మోహన్ కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు,ఈ కార్యక్రమంలో వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాలలో ఉన్నత అధికారుల తనిఖీ!!

దమ్మపేట మార్చి 13 (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై శుక్రవారం ఉన్నతాధికారులు తనిఖీలు చేపట్టారు ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థకు గురైన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పి రామోజీ రమేష్, ఆహార భద్రతాధికారులు పాఠశాలను సందర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై పట్వారిగూడెం వైద్య అధికారి దివాకర్,ను అడిగి తెలుసుకున్నారు పాఠశాల ప్రిన్సిపల్ సంజయ్ మలాకర్, ను ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు స్టోర్ రూమ్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ నిలవ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు వంటగది, డైనింగ్ హాల్ను ,స్టోర్ రూమ్, పాఠశాల పరిసరాలను వారు పరిశీలించారు విద్యార్థుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలని వంట చేసే సిబ్బంది ఆహార తయారీలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.



## చెరువులు, కుంటలు పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగింపు



దమ్మపేట,మార్చి 13 : (నీలం వార్త ):
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా దమ్మపేట గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు చెరువులు, కుంటలు పరిసరాల్లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని శుక్రవారం పారిశుధ్య సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీను, దాసరోజు సరిత, గ్రామస్తులు దాసరోజు రాంబ్రహ్మం, శంకరివర అయ్యప్ప, గట్ల సర్వేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు పక్కా ఏర్పాట్లు తాహశిల్దార్ రామ్ నరేష్

దమ్మపేట,మార్చి 13 (నీలం వార్త)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తాహశిల్దార్ రామ్ నరేష్ ,తెలిపారు. మొత్తం ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ, ఎంపీడీవో, ఎస్సై ,నేతృత్వంలో ఫ్లేయింగ్ స్క్వాడ్స్ నిరంతరం పర్యవేక్షిస్తాయని వెల్లడించారు కేంద్రాల్లో తాగునీరు విద్యుత్ మరుగుదొడ్లు వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు పరీక్షల సమయంలో సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని స్పష్టం చేశారు.



## పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

- ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్



మార్చి 13 (నీలం వార్త)
పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఈస్ట్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39) రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు.

## మండలంలోపరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు

మార్చి 13 (నీలం వార్త)



పుల్కల్ మండలంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే పరీక్షల కోసం రెసిడెన్షియల్, మోడల్ స్కూల్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, పర్యవేక్షణ కోసం 35 మంది సిబ్బందిని నియమించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## రైతుల పంటలకు నీరు అందేలా వెంటనే చర్యలు చేపట్టాలి

- సింగారం వద్ద డి-8 కెనాల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



మార్చి 13 (నీలం వార్త)
శుక్రవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం సింగారం గ్రామ శివారులోని డి 8 కెనాల్ ను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.సింగారం వద్ద కెనాల్ గెట్ కిందకు వేసి వెల్డింగ్ చేయడం వల్ల సంగెం మండలంలోని ఆశాలపల్లి, గవిచర్ల, మచంద్రపురం,షాపురం,కొత్తగూడెం, గ్రామాలకు కెనాల్ నీరు రావడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు,రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఆయా గ్రామాల రైతులకు కెనాల్ నీరు అందే విదంగా అదికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం



మార్చి 13 (నీలం వార్త)
జమ్మికుంట మున్సిపాలిటీ 22వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మంద రాధ చిన్నారులకు అన్నప్రాసన చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుల్లి స్వరూప, టీఆర్ఎస్ పార్టీ 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్, ఆర్పీ ఉమా, హెల్త్ డిపార్ట్మెంట్‌కు చెందిన మంజుల, ఆశా వర్కర్ వడ్లూరు రమతో పాటు చిన్నారుల తల్లులు మరియు 22వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, పోషణ కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని స్థానికులు తెలిపారు

# సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీ

మేకార్తి దినపత్రిక మార్చి 14 వేములవాడ

వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన నోట్‌బుక్స్ మరియు పెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారికి విద్యలో ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లీ బాబురావు మాట్లాడుతూ, ట్రస్ట్ స్థాపన నుంచే పేద



మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ట్రస్ట్ కృషి చేస్తుందని చెప్పారు. సమాజంలో ఉన్న దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఇంకా ఎక్కువ మంది పేద విద్యార్థులకు సహాయం చేయగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా దగ్గు మహేందర్ లత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహకారం అందించగా, ట్రస్ట్ సభ్యులు వాసాల హరి ప్రసాద్ తన పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. దాతల సహకారంతో అతి త్వరలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు పెన్స్ పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా దూలం సంపత్ గౌడ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎద్దండి రాజు, బోడిగే రాజు, నందగిరి సత్యం గౌడ్ గోటే నవీన్, వేముల సతీష్ తదితరులు పాల్గొననున్నారు.

# తెలంగాణ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మేకార్తి దినపత్రిక మార్చి :



తెలంగాణ యూనివర్సిటీకి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బి. అజయ్, ప్రస్తుతం తెలంగాణ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఆయనను యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా విభాగం అధికారులు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలోని వెల్లోర్‌లో ఉన్న లివెల్లోర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మార్చి 17 నుండి 21 వరకు నిర్వహించనున్న అంతర్విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీలలో తెలంగాణ యూనివర్సిటీ జట్టు ఈ సందర్భంగా బి. అజయ్‌ను తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టర్ మరియు క్రీడా విభాగం అధికారులు అభినందించారు. జట్టులో ఎంపిక చేసినందుకు డైరెక్టర్ గారికి, స్పోర్ట్స్ విభాగానికి బి. అజయ్ కృతజ్ఞతలు తెలిపారు.

# గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి

- మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

మేకార్తి దినపత్రిక, మార్చి -14 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీలో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్కలతో పాటుగా గృహ వినియోగానికి ఉపయోగపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు. మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్సరీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో




మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా

# దుబ్బాక లో సెలబ్రేషన్.

మేకార్తి దినపత్రిక.మార్చ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం ల్యాబ్ అసోసేషన్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు డాక్టర్ తర్వాత ల్యాబ్ టెక్నీషియన్ సెకండ్ వారియర్ గా ఉంటూ ఎంతో మంది పేషెంట్ కు సేవ చేస్తూ వారియర్ నిలబడ్డారు అధ్యక్షులు. పాపని. స్వామి గౌడ్ . పి యం ఎల్. టి కోఆర్డినేటర్. ప్రవీణ్. ఉపాధ్యక్షులు. షఫీ. దయాకర్.క్యాషియర్ నిమ్మ. వెంకట్ రాజశేఖర్ రెడ్డి . ల్యాబ్ టెక్నీషియన్ మిత్రులు కుమార్. రాజు. యమునా. సాయి. సందీప్. మౌనిక పాల్గొన్నారు

# ఇండియా మిషన్ హై స్కూల్లోసైన్స్ ఎగ్జిబిషన్

మేకార్తి దినపత్రిక మార్చి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పి.ప్రసాద్ అలాగే సైన్స్ టీచర్ అలియానా ఆధ్వర్యంలో విద్యార్థులు బహు విధాలుగా రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నీటి సంరక్షణ పద్ధతులు,వ్యవసాయ విధానాలు,పొగ మంచు కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలకు సిగ్నల్స్ ఏర్పాటు చేయడం,బుల్లెట్ ట్రైన్స్ పనిచేయు విధానం,సాటిలైట్ పని చేసే విధానం,రక్త గ్రూపుల వర్గీకరణ,ఆదిత్య ౨ా -1 ప్రోగ్రాం,చంద్రయాన్ -3,రాష్ట్రాలు-రాజధానులు గుర్తించడం,ఏకాగ్రత పెంచే పరికరం,న్యూటన్ క్రాడిల్,పాస్కల్ సూత్రం ఆధారంగా పనిచేసే హైడ్రాలిక్ యంత్రం వంటి వివిధ అంశాలు అత్యద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను అలాగే వారికి తోడ్పాటు నశీదించి ప్రోత్సహించిన సైన్సు ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ రెవ.ఎస్. జుడా,ప్రధానోపాధ్యాయులు జార్జి జోసెఫ్ లు అభినందించారు.

# సలకాపూర్ ఎక్స్ రోడ్ వద్ద అంబేద్కర్ యూత్ మార్మముల ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం



మేకార్తి దినపత్రిక మార్చి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు సాలక్పూర్ ఎక్స్ రోడ్ వద్ద అంబేద్కర్ యూత్ మార్మముల ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంగారిగల్ల కిరణ్ కుమార్ వీరన్నపేట ఉప సర్పంచ్ హాజరై చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో జగ్గని చక్కి, అలువాల నాగేశ్, ఉప్పల కిషన్, ఉప్పల సందీప్, ఎర్రోళ్ల అఖిల్ ,జంజల జహీంగీర్ కలిసి పాల్గొని చలి వేంద్రం ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించారు. వేసవి కాలంలో ప్రయాణికులు, కార్మికులు మరియు గ్రామ ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. ప్రజల సేవ కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

మేకార్తి దినపత్రిక, మార్చి -14 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

# కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటన



మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి

యూనివర్సిటీలో ప్రొఫెసర్లు,ఉద్యోగులు మరియు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మల్లన్న ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు మరియు ప్రొఫెసర్లు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలతోపాటు పలు సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లడంతో వాటన్నిటిపై శాసన మండలలో మాట్లాడి ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మల్లన్న

# పేదింటి కుటుంబ ఆడబిడ్డ వివాహానికి 10000 వేల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి



మేకార్తి దినపత్రిక మార్చి ఇల్లంతకుంట మండల రిపోర్టర్ ఎల్ రాజు

ఇల్లంతకుంట మండల ముస్కానిపేట గ్రామంలో పేద కుటుంబ మచ్చ.మల్లయ్య - లక్ష్మి గారి పుత్రిక చైతన్య - అజయ్ వివాహనికి టేక్ మంచాలు 10000 పది వేల రూపాయల వస్తువులను ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు కళ్యాణ కానుకలు సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు, అన్ని గ్రామాలలోనీ యువకులు ,సేవా ప్రతినిధులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు కట్నపెల్లి.మల్లారెడ్డి బద్దం.రమణ రెడ్డి సింగిరెడ్డి.రాజు రెడ్డి ఇట్టిరెడ్డి.లక్ష్మారెడ్డి గజ్జల.శ్రీనివాస్ ,ఎలుక.హరీష్ లింగంపెల్లి.బాబు సవనపెల్లి.ఆంజనేయులు సవనపెల్లి.రాములు , మచ్చ.స్వామి మచ్చ.శ్రావణ్ మచ్చ.నిరంజన్ మచ్చ.అజయ్ మచ్చ.బాబు నూతన వధువరులను ఆశీర్వదించినారు.

# హుస్నాబాద్: 'రైట్.. రైట్.. పోనీ..' అనిసూచనలిచ్చారు కుమారుడు

మేకార్తి దినపత్రిక మార్చి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఆ మాట జవదాటకుండా బస్సు నడిపించారు తండ్రి. తండ్రి చెప్పిన మాటని కుమారుడు ఆచరించడం ఆనవాయితీ.. ఇక్కడేమో సీన్ రివర్స్ అయింది. ఎందుకంటే వాళ్లిద్దరూ బస్సు కండక్టర్,డ్రైవర్లు మరి. ఈ అరుదైన దృశ్యం.. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డిపో బస్సులో చోటుచేసుకుంది. స్థానికుడైన బదనాపురం ఎల్లయ్య 34 ఏళ్లుగా డ్రైవర్గా పని చేస్తున్నారు. ఆయన కుమారుడు ప్రేమ్.. కండక్టర్. శుక్రవారం అనుకోకుండా హుస్నాబాద్ నుంచి జనగామ రూట్లో వారిద్దరికీ ఒకే బస్సులో డ్యూటీ వేశారు. డ్రైవర్, కండక్టర్ తండ్రీకొడుకులని తెలియగానే ప్రయాణికులు అబ్బురంగా చూశారు. ఎల్లయ్య గతంలో పలుసార్లు ఉత్తమ డ్రైవర్ అవార్డులు అందుకున్నారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి యజ్ఞేష్ అన్న చేయూత..

మేకార్తి దినపత్రిక, ఆర్చ్ 14
ప్రతినిధి

గంగాధర మండలం తాడిచెరి గ్రామనికి చెందిన అట్టపెల్లి మల్లయ్య ఐలవ్వ గారి కుమార్తె నవ్య గారి పెళ్లికి గానూ చొప్పదండి నియోజకవర్గ యువనాయకులు వొడ్నాల యజ్ఞేశ్ వొడ్నాల ప్రజా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, 5000 రూపాయల నగదును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నేడు వారికి అందజేయడం జరిగింది



## బండి సంజయ్ పాదయాత్రలో

# తేనెటీగల దాడి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 14 ప్రతినిధి




కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' పాదయాత్రలో అనుకోని సంఘటన చోటుచేసుకుంది.
రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ కెమెరా ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు ఈక్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టకు డ్రోన్ తగిలింది. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు పైకి లేచి దాడి చేశాయి. వెంటనే బండి సంజయ్, ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. తేనెటీగల దాడితో యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు తేనెటీగల దాడిలో నలుగురు బీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం తిరిగి మొదలైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు సాగనుంది. మొత్తం 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది. ఈరోజు సాయంత్రానికి కొండగట్టుకు బండి సంజయ్ పాదయాత్రగా చేరుకోనున్నారు.

# వంగపల్లి గ్రామంలా ఉచిత కంటి వైద్య శిబిరం



మేకార్తి దినపత్రిక మార్చి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ .

వంగపల్లి గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో వంగపల్లి గ్రామ సర్పంచ్ కొమిరే రామస్వామి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఇట్టి వైద్య శిభిరానికి 40మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు .ఇట్టి కంటి వైద్య శిభిరానికి సహకరించిన గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధిస్తున్న కొడుకులు:

**- కేసు నమోదు చేసిన చిన్నకోడూరు పోలీసులు**

మేకార్తి దినపత్రిక మార్చి 14
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని, తల్లిని పట్టించుకోకుండా, కనీసం తిండి పెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణరెడ్డి (94) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గంగాపూర్‌లోనే వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకున్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా (చెరి 3 ½ ఎకరాలు) రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. వయస్సు పైబడటంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా, కొడుకులు మాట మార్చారు. తమను ఒక పాత ఇంట్లో ఉంచి, కనీస సౌకర్యాలు కల్పించకుండా, సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే బూతు మాటలతో తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.
విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున, అధికారులే నేరుగా నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఫిర్యాదును స్వీకరించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను వేధించడం చట్టరీత్యా నేరమని, బాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదు చేయడం జరిగిందని , చట్టరీత్య తగిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీను ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం( మార్చ్ 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజులు) ప్రత్యేక వ్యాధి నిపుణులచే నిర్వహించే శిబిరంలో భాగంగా





మేకార్తి దినపత్రిక, మార్చ్ 14 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక వైద్య నిపుణుల శిబిరం ను సందర్శించి, ప్రత్యేక వైద్య నిపుణులైన స్త్రీల వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, ఎముకల, నేత్ర, దంత వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్ లను ప్రత్యేక వైద్య శిబిరాల ఏర్పాట్లను పర్యవేక్షించినారు. స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులతో గర్భిణీ స్త్రీలను పరీక్షించడం మరియు క్యాన్సర్ సంబంధిత వ్యాధుల పరీక్షించడం జరిగిందని, నేత్ర సంబంధిత పరీక్షలను నిర్వహించడం, జనరల్ ఫిజీషియన్ సంబంధించిన వ్యాధులను 296 వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి, టిబి వ్యాధి గురించి పొగాకు వాడడం తగ్గించాలని అవగాహన కల్పిస్తూ, మందులు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణలో భాగంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్ సూపర్వైజర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి రక్తదానం చేసిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు

**నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంతం నితిన్‌కు రక్తం అందించిన ప్రవీణ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు..**

మేకార్తి దినపత్రిక మార్చి 14 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన పంతం నితిన్ (24) అనారోగ్య పరిస్థితుల కారణంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు అత్యవసరంగా రక్తం అవసరమని సమాచారం అందడంతో ప్రవీణ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈరోజు నిమ్స్ ఆసుపత్రికి చేరుకున్న సంస్థ సభ్యులు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కూడెల్లి ప్రవీణ్ కుమార్, అంగూరు శ్రీనివాస్, మోతె శ్రీకాంత్, బండమీది తిరుపతి తదితరులు పాల్గొన్నారు.అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న పంతం నితిన్‌కు ఇంకా రక్తం అవసరం ఉన్నందున ఇతర దాతలు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేసి సహాయం చేయాలని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కోరారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్ష ప్రారంభం..

**బిపరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు.పరిశీలించిన సీఐ వెంకటేశ్వర్లు. ఎంఈఓ. గంగారాం**

మేకార్తి దినపత్రిక మార్చి 14 గంభీరావుపేట మండలం రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కేజీ టు పీజీ ఆవరణలో జరుగుతున్నటువంటి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఐ వెంకటేశ్వర్లు ఎంఈఓ గంగారం, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు , వారు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని, మండలంలో మొత్తం విద్యార్థులు 575 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్టు తెలిపారు, శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే చేరుకోవాలని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేష్

**- జాదవ్ మరియు ఆదిలాబాద్ జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక, మార్చ్ 14 ప్రతినిధి



బోథ్ మండల్ పొచ్చెర గ్రామానికి చెందిన అంకిడి రమణ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ డీసీసీ మరియు జిల్లా నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి కలిసి వారిని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో కన్నతండ్రిని వేధిస్తున్న కొడుకులు: కేసు నమోదు చేసిన చిన్నకోడూరు పోలీసులు



మేకార్తి దినపత్రిక, మార్చు చిన్నకోడూర్

ఆస్తి రాసిచ్చిన తర్వాత కన్నతండ్రిని, తల్లిని పట్టించుకోకుండా, కనీసం తిండి పెట్టకుండా వేధిస్తున్న ఇద్దరు కొడుకులపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గంగాపూర్ గ్రామానికి చెందిన కొండి నారాయణరెడ్డి (94) కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు రాజిరెడ్డి సిద్దిపేటలో వ్యాపారం చేస్తుండగా, చిన్న కుమారుడు పరమేశ్వర్ రెడ్డి గంగాపూర్‌లోనే వ్యవసాయం చేస్తున్నాడు. నారాయణరెడ్డి తనకున్న 7 ఎకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా (చెరి 3 ఎకరాలు) రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. వయస్సు పైబడటంతో తమను చూసుకుంటారని ఆస్తిని అప్పగించగా, కొడుకులు మాట మార్చారు. తమను ఒక పాత ఇంట్లో ఉంచి, కనీస సౌకర్యాలు కల్పించకుండా, సరిగ్గా తిండి కూడా పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే బూతు మాటలతో తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.విషయం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్సై చంద్రమోహన్ మానవత్వంతో స్పందించారు. బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నందున, అధికారులే నేరుగా నారాయణరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఫిర్యాదును స్వీకరించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులను వేధించడం చట్టరీత్యా నేరమని, బాధ్యులైన ఇద్దరు కొడుకులపై కేసు నమోదు చేయడం జరిగిందని , చట్టరీత్య తగిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీను ఈ సందర్భంగా తెలిపారు.

# రాబోయే రెండు మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

మేకార్తి దినపత్రిక మార్చ్ 14 ప్రతినిధి



రాబోయే రెండు మూడు రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 16 నుంచి 23 మధ్య తెలంగాణలో పలుచోట్ల వర్షాలు పడనున్నాయి. ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈ నెల 15, 16 తేదీల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఏపీలోని ఉత్తర కోస్తా, యానాం ప్రాంతాల్లో ఆదివారం నుంచి అక్కడక్కడ జల్లులు పడే అవకాశం ఉందని వివరించింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఔషధ గుణాలు ఉన్న మొక్కలు నాటే కార్యక్రమం

మేకార్తి దినపత్రిక మార్చ్ 14 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజాప్రాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కాలేజీ యొక్క బొటానికల్ గార్డెన్లో ఔషధ గుణాలు మరియు స్థానికంగా పెరిగే మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయలక్ష్మి మేడం అధ్యాపక అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఔషద గుణాలు గల మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు వాటిని పెంచడంలో అభిరుచి ఏర్పరచుకొని ఆరోగ్యకర వాతావరణాన్ని సమాజంలో సృష్టించే విధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి ఐక్యూఏసి కోఆర్డినేటర్ వై ఆంజనేయులు డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వాణి టి ఏ ఎస్ కే కోఆర్డినేటర్ శ్రావణ్, ఆది విష్ణు,బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్, సుచరణ్,తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నా డెలివరీ కాకపోతే వినియోగదారులు ఫిర్యాదు చేయాలని సూచించిన ఆయిల్ కంపెనీలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 14 ప్రతినిధి




కేంద్రం కొత్త నిబంధనల ప్రకారం బుకింగ్ చేసిన తర్వాత సుమారు రెండున్నర రోజుల్లో సిలిండర్ డెలివరీ చేయాల్సి ఉంటుంది.ఒకవేళ డెలివరీ ఆలస్యం అయితే.. ఇండేన్ గ్యాస్ కస్టమర్లు 1800-2333-555 లేదా 7718955555 5,భారత్ గ్యాస్ కస్టమర్లు 1800-22-4344 లేదా 7715012345 5, గ్యాస్ కస్టమర్లు 1800-2333-555 లేదా 9493602222 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కంపెనీలు సూచించాయి.

# బీడీ యాజమాన్యం సంఘం కు బిఎల్ టీయూ, డిమాండ్ నోటీసు..

మేకార్తి దినపత్రిక,
తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్ కు కమిషన్ రెటు తోపాటు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, బీడీ యాజమాన్యం సంఘం కు బిఎల్ టీయూ, డిమాండ్ నోటీసు. తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ ఆద్వర్యంలో శుక్రవారం నిజామాబాదు జిల్లా కేంద్రం లో బీడీ యాజమాన్యం సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తమ్ముడు, ప్రకాష్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మేంద్ర గాంధీ కి,డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షుడు, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీ,తిరుపతి గౌడ్,మాట్లాడుతూ. పెరుగుతున్న ధరలకును తట్టుకోవడం కోసం బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ టేకేదార్లకు ప్రతి రెండు సంవత్సరాల కు ఒక్కసారి బీడీ యాజమాన్యం టేకేదార్లకు కమిషన్ రెటు పేంచవల్సింది,కిందటి



2024,సంవత్సరం ఒప్పందం తేదీ-31-03-2026, నాటికి ముగుస్తుంది, అందుకాని,నూతన కమిషన్ రెటు ఒప్పందం, బీడీ కార్మికులకు వెయ్యి బీడిలకు ఇస్తున్న వేతనం లో ,20%పెంచి ఇవ్వాలని, బీడీ కార్మికులుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ ల్లో కరువు భత్యం, విడిఎ,పెరినట్లు, టేకేదార్లకు కమిషన్ రెటు పెంచి ఇవ్వాలని, బీడీ టేకేదార్లకు, పి,యప్,ఇ,యస్,ఐ, సౌకర్యం కల్పించాలని, నేల రోజు లకు సరిపోయే ఆకు ఇవ్వాలని, అకు మర్జిన్ 100,గ్రాము లకు పెంచాలని, లేబర్ లైసన్ ఖర్చులు బీడీ యాజమాన్యం బారించాలని,డిపాజిట్ బ్యాంకు లో టేకేదార్ పై పిక్స్ చేయాలని, గతంలో మా యూనియన్ లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కొన్ని బీడీ యాజమాన్యంవారు,3,రూ,ల,నుండి,12 ,రూ,ల వరకు తక్కువ ఇస్తున్నారు, బకాయి లతో సహా ఇప్పించాలని, తదితర డిమాండ్ల తోకూడిన నోటీసు ఇవ్వడం జరిగింది, త్వరలోనే బీడీ సేట్లతో మాట్లాడి,చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేస్తామని,బీడీ యాజమాన్యం అధ్యక్షుడు ప్రకాష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ధర్మేంద్ర గాంధీ హమి ఇచ్చారు,ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు, బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు, మంత్రి సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీ,తిరుపతి గౌడ్,నిజామాబాదు జిల్లా టేకేదార్ యూనియన్ నాయకులు, మారుతి, ప్రభాకర్, రమేష్, లక్షన్,చిన్న గాంగాదర్,రమేష్ గౌడ్,సత్యం, సతిష్,ఆత్మరాములు, ప్రవిణ్,సాయి, కామారెడ్డి, అధ్యక్షుడు, యం,బాస్కర్, జిల్లానాయకులు,యస్,రాంచేంద్రం,రాజ -శేఖర్,నరేందర్,బాల్ రాజు,శ్రీ నివాస్,సిద్దిపేట జిల్లా నాయకులు, రాజు,పరమేశ్వర్, సిరిసిల్ల జిల్లా నాయకులు,రమేష్,జగిత్యాల జిల్లా నాయకులు,నారాయణ, నిర్మల్ జిల్లా నాయకులు, రాజేశ్వర్,దినేష్, పరమేశ్వర్ బిఎల్ టీయూ జిల్లా నాయకులు, జగదీష్, సైయ్యద్,వేణు తదితరులతో పాటు, నిజామాబాదు, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, నిర్మల్, జగిత్యాల తదితర జిల్లా ల బీడీ టేకేదార్లు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ లో కి చేరికలు .



మేకార్తి దినపత్రిక మార్చి 14 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.
దుబ్బాక నియోజకవర్గం. చేగుంట మండలం చిత్తోజి పల్లి గ్రామ వార్డు సభ్యులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి,ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారి నాయకత్వంలో చేగుంట మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ఆకర్షితులమయ్యాం. ప్రజల కోసం నిజమైన సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# నిజామాబాద్ వాస్తవ్యులు రిటైర్డ్ జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం బాసర వ్యవస్థాపక అధ్యక్షులు సుంకోజు శ్రీరాములు



మేకార్తి దినపత్రిక మార్చ్ 14 నిజామాబాద్
నిజామాబాద్ కంటిన్యూ స్వామి దేవాలయం మెయిన్ రోడ్ లో భాగ్యలక్ష్మి ఆటో గ్యాస్ ఫీలింగ్ స్టేషన్ వద్ద ప్రతిరోజు వందమందికి పైగా నిత్య అన్నదానం చేస్తున్నారు. వారి యొక్క సేవను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా జణ ఫౌండర్ శేఖర్ సేనాపతి అండ్ వారి టీం సభ్యులు కలిసి ఈ రోజు మధ్యాహ్నం 1 గం కు నిజామాబాదు లో ఈ యొక్క అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొన్నావారు జణ ఫౌండేషన్ దుబాయ్ గ్రూప్ అధ్యక్షులు నేరెళ్ల గంగరాజు ఫౌండేషన్ వేములవాడ పట్టణ అధ్యక్షులు ఎండి యాసిన్ సుంకోజు శ్రీరాములు ప్రతిరోజు చేస్తున్న నిత్య అన్నదాన సేవా ద్వారా ఎంతోమంది పేదల ఆకలి తీర్చుతున్న శ్రీరాములు గారికి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కండువా లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం..

మేకార్తి దినపత్రిక,
కామారెడ్డి ప్రభుత్వ ఏరియా జనరల్ హాస్పిటల్లో నవజాత శిశువుల కొరకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జడ్జి నాగరాణి, ఆర్డీవో వీణ, ఎమ్మార్వో హిమా బిందు, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా నవజత చిన్నారుల తల్లులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జడ్జి నాగరాణి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో నవజత శిశువుల కొరకు కిట్లను అందించినందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ వారిని అభినందిస్తున్నాను అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవజాత శిశువుల కొరకు 16 వందల



రూపాయలు గల 40 కిట్లను వారి తల్లులకు అందజేయడం జరిగిందని, ఇటి అవకాశాన్ని కల్పించినందుకు జిల్లా జడ్జి నాగరాణి కి, సూపరిండెంట్ వెంకటేశ్వర్ల కి ఆర్డిఓ వీణ కి, ఎమ్మార్వో హిమా బిందు కి, ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ గుప్తా, కోశాధికారి కస్వ వెంకటేష్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షుడు నీల రజిని, కార్యదర్శి చిలువేరి శ్రీదేవి, కోశాధికారి గజవాడ అన్నపూర్ణ, యువజన నాయకులు ఈశ్వర్ గుప్తా చరణ్, ప్రవీణ్, నికిల్ ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ రాజేష్ గారిని కలిసిన శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు



మేకార్తి దినపత్రిక, మార్చ్ 14 ప్రతినిధి
ఈనెల 30వ తేది సోమవారం బోథ్ పట్టణం లో శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయం పునఃనిర్మాణం శంకుస్థాపన కు ఎండోమెంట్ ఈ ఈ రాజేష్ ని ఆహ్వానించి ఆలయానికి మార్క్ఔట్ ఇవ్వవలిసిందిగా ఆలయ కమిటీ సభ్యులు మేరుగు భోజన్న, భైరీ రవి, సిరిపురం చందు, మాసం అనిల్, తడక పోశెట్టి, ఆడెపు ప్రసాద్, సత్తయ్య కలిసి కోరడమైనది.

# టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

మేకార్తి దినపత్రిక,
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని టెక్రియాల్ చెరువు వద్ద నిర్వహిస్తున్న శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.అనంతరం సదాశివ నగర్ క్రుప్రియల్ హైవే ఇరుపక్కల జరుగుతున్న శానిటేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిసర



ప్రాంతాలను పరిశీలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.టెక్రియాల్ చెరువులో గణేష్, దుర్గాదేవి నిమజ్జనం జరిగిన ప్రదేశాలలో చెరువు పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు చెరువు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, శానిటేషన్ పనులు పూర్తి చేసి, ఈరోజు సాయంత్రం లోపు ఆ ప్రాంతాన్ని సమతలంగా (లెవెల్) చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ఆరోగ్యం , పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చూడాలని ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. మురళీ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, డి.ఎల్.పి.ఓ. శ్రీనివాస్, ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావరి, కౌన్సిలర్ కొత్తపల్లి లలిత,పంచాయతీ, మున్సిపల్ , శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

మేకార్తి దినపత్రిక,
శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల



విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపర్డెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీజీపీ పాడె మోసిన పోలీస్ అధికారులు

మేకార్తి దినపత్రిక, మార్చ్ హైదరాబాద్
మాజీ డీజీపీ దొరకు పోలీసు అధికారులు అశ్రునయనాలతో వీడ్కోలు పలికారు. అనారోగ్యంతో నిన్న ఆయన మరణించగా ఇవాళ హైదరాబాద్లో అంత్యక్రియలు జరిగాయి. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ హాజరై దొర



పాడె మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పవర్ఫుల్ ఆఫీసర్గా గుర్తింపు పొందిన దొర ఎంతోమంది పోలీసులకు స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా కొనియాడార్ను

# నల్లమల అడవి ప్రాంతంలో కిలోమీటర్ల మేరకు వ్యాపించిన మంటలు

**– ఫర్హాబాద్ నుండి వటవర్లపల్లి వరకు అగ్నికి అటవీ ఆహుతి**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవిలో శుక్రవారం మళ్లీ కార్చిచ్చు చెలరేగింది. అమ్రాబాద్ మండలం ఫరహాబాద్ నుంచి వటవర్లపల్లి వరకు అగ్నికి అటవీ ఆహుతి అవుతుంది. కొన్ని కిలోమీటర్లు రా మేరకు వ్యాపించిన మంటలతో స్థానికులు మరియు శ్రీశైలం ప్రధాన రహదారిలో వెళ్లే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగి స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. మంటల్లో చిక్కుకొని వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవటం పట్ల ప్రకృతి ప్రేమికులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. అడవి తల్లి లాంటిది అని అటవీ సంపదను రక్షిస్తేనే భవిష్యత్తు ఉంటుందని అటవీశాఖ అధికారులు విన్నవించుకున్నారు. అడవుల్లో సుడిగాలుల వల్ల మంటలు వ్యాపించే అవకాశం ఉన్నందున అటవీశాఖ సిబ్బంది అన్నివేళలా అప్రమత్తంగా ఉన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమల పెంట రేంజ్ ఆఫీసర్లు మరియు బీట్ ఆఫీసర్లు, ఫైర్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండలంలో పలు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే పర్యటన

**– మహిళా కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ మండలంలోనీ కుమ్మరోనిపల్లి , మాధవానిపల్లి గ్రామాలలో పర్యటించారు. వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలంలోని ఉప్పునుంతల గ్రామంలో రోడ్డు మార్గాన వెళుతున్న వ్యవసాయ కూలీలను గమనించిన స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తన వాహనాన్ని ఆపి కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మరియు ఉచిత సిలిండర్ తదితర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, ఎంపీటీసీ దాసరి శీను, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబలి మహేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు తప్పక రేషన్ బియ్యం ఇవ్వాల్సిందే

**– గుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యులు శారద**



మేకార్తి దినపత్రిక,
అంత్యోదయ కార్డులో ఉన్న లబ్ధిదారులకు తప్పక రేషన్ బియ్యం ఇవ్వాలని అలా ఇవ్వని రేషన్ షాపులను సీజ్ చేస్తామని వుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కమిషన్ సభ్యులు శారద అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నిత్యవసర సరుకుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అంత్యోదయ కార్డులకు రేషన్ బియ్యం అందజేస్తున్నారా లేదా అని ఆరా తీయగా ఇవ్వడం లేదని తెలిసి ఎందుకు ఇవ్వడం లేదని కమిషన్ చైర్మన్ ప్రశ్నించగా అందరూ అంత్యోదయ కార్డులు ప్రకారమే రేషన్ బియ్యం ఇవ్వాలని అడుగుతున్నారని అందుకే ఇవ్వడం లేదని డీలర్ సమాధానం ఇవ్వడంతో వారిపై మండిపడ్డారు. అలా ఇవ్వని షాపును రద్దు చేయాలని అధికారులు ఆదేశించారు. పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని ఇవ్వకపోవడాన్ని కమిషనర్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా అందుకు అంత్యోదయ యాక్టివ్ ప్రకారం లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇవ్వకపోతే ఆ నష్టాన్ని సంబంధిత అధికారులు మరియు డీలర్ బాధ్యత ఉంటుందని హెచ్చరించారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదు..

**– మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం**





మేకార్తి దినపత్రిక,
కామారెడ్డి జిల్లా శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి (ఎల్పిజి) లభ్యతను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు , డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిల్వ కేంద్రాలు , డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో (ఎల్పిజి )స్టాక్ పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించడం తో పాటు నిల్వ ఉంచడం, మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ , అనధికార వినియోగాన్ని కట్టడి చేయాలని సూచించారు. అవసరమైతే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా స్థాయిలో డిస్టిక్ ఎనర్జీ సప్లై మోనిటరింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ౘ జిల్లా మేజిస్ట్రేట్ చైర్మన్‌గా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కన్వీనర్‌గా ఉండగా, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, సంక్షేమ శాఖలు, (ఎల్పిజి) డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ (ఎల్పిజి) డిస్ట్రిబ్యూటర్లు వారి డెలివరీ సిబ్బంది వినియోగదారుల నుండి అదనపు ధరలు వసూలు చేయకూడదని, వినియోగదారులకు సరిపడా (ఎల్పిజి) సిలిండర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సంక్షేమ సంస్థలు తమ వద్ద ఉన్న (ఎల్పిజి) స్టాక్ లభ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు.గృహ వినియోగ (ఎల్పిజి) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం , నిల్వ ఉంచడం (హోర్డింగు) వంటి చర్యలను కట్టడి చేయాలని, అలాంటి వారిపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 లోని సెక్షన్ 6ఊ కింద కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్య మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు , విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన తెలిపారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడిన వారిని ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు.
.

# ప్రపంచ వినియోగదారుల దినోత్సవం..

**– జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో మినీ సమావేశం**



మేకార్తి దినపత్రిక,
ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి.సి.ఎస్.ఓ.), లీగల్ మెట్రాలజీ అధికారులు, ఫెయిర్ ప్రైస్ షాప్ ( ఎఫ్.పి.ఎస్.) డీలర్లు ,ఎల్పీజీ (ఎల్పిజి) డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అవగాహన అత్యంత ముఖ్యమని తెలిపారు. వినియోగదారులు వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించడం , సరైన తూకాలు–కొలతలు ఉన్నాయా అనే విషయాలను నిర్ధారించుకోవాలని సూచించారు.లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు సరైన తూకాలు కొలతల వినియోగం, ధృవీకరించిన కొలత పరికరాల ప్రాముఖ్యతపై వివరించారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ( పి.డి.ఎస్.) ద్వారా నిత్యావసర సరుకులు పారదర్శకంగా అందించేందుకు శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఎఫ్‌పీఎస్ డీలర్లు ఎల్పీజీ డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు సమయానికి సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొనాలని కూడా కోరారు.ఈ సంవత్సరపు ప్రపంచ వినియోగదారుల దినోత్సవ థీమ్ “సురక్షిత ఉత్పత్తులు –– నమ్మకమైన వినియోగదారులు”అని పేర్కొంటూ, వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులు అందేలా న్యాయమైన వాణిజ్య పద్ధతులు అమలు అయ్యేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**– నాణ్యత మైన భోజనం, విద్యను అందించాలని సూచన**



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఫుడ్ కమిషన్ చైర్మన్ అకాస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా చింతల్ బస్తీలో ఉన్న అంగన్వాడి కేంద్రం గత నెల రోజుల నుంచి మూతపడి ఉందని కమిషన్ చైర్మన్ సభ్యులకు ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకొని అకాస్మిక తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. తదుపరి సివిల్ సప్లై గోదాంకు వెళ్లి పరిశీలించిన అనంతరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకొని తింటున్నారని తెలిసిన తరుణంలో స్కూల్లో సరిగ్గా ఉండడం లేదా ఎందుకు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్నారని విద్యార్థులను అడిగారు. తదుపరి విద్యార్థులకు అందించే మిడ్ డే మీల్స్ భోజనాన్ని పరిశీలించి వండిన కూరలు సరిగ్గా లేకపోవడంతో మీ పిల్లలకు ఇలానే భోజనం పెడుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ తో పాటు ఆర్డిఓ యాదగిరి, డిటిడిఓ ఫిరంగి, డీఈవో రమేష్, తాసిల్దార్ సైదులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత – ముఖ్య గమనిక



మేకార్తి దినపత్రిక,
ఝరాసంగం పరిధిలోని మాచ్ నూర్ గ్రామ శివారులో కేవీ స్కూల్ చౌరస్తా మరియు కృష్ణాపూర్ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులందరికీ విన్నపం. ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ ఇటీవల ఈ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి మరియు ప్రజల ప్రాణరక్షణను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు భద్రతా నిబంధనల ప్రకారం కొత్తగా స్పీడ్ బ్రేకర్లను (వేగ నియంత్రకాలను) ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య ఉద్దేశ్యం:స్కూలు పిల్లలు మరియు పాదచారుల భద్రతను నిర్ధారించడం.అతి వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చూడటం.కావున, వాహనదారులు ఈ విషయాన్ని గమనించి, స్పీడ్ బ్రేకర్ల వద్ద వేగాన్ని తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించవలసిందిగా కోరుతున్నాము.”అతివేగం – ప్రమాదకరం””నిదానమే ప్రధానం – సురక్షిత ప్రయాణం”

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com